తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
17 మార్చి 2026
పేజీలు : 8
Follow :

## మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలి

### ○ 4 కోట్ల 60 లక్షలతో 228 యూనిట్లు జిల్లాకు కేటాయింపు ○ కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మార్చి 16(జనంసాక్షి) :
మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు పథకాలను ఆమోదించిందని అన్నారు. 2025-26 వార్షిక ప్రణాళికకు సంబంధించి 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు లోన్ తో లక్ష రూపాయల విలువ గల 100 టూ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు లోన్ తో 3 లక్షల రూపాయలు విలువ గల 71 త్రీ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 7 లక్షల రూపాయలు విలువ గల 15 సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ సెట్ లను పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు.వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల వయసు, వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు ఉండాలని, అభ్యర్థులు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల) మించి ఉండకుండా ఉండాలని, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు) , పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలని) దివ్యాంగ అభ్యర్థులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో అభ్యర్థులు తమ దరఖాస్తును నమోదు చేయాలని అన్నారు నిరుద్యోగ ఎస్సి యువతీ యువకులు మార్చి 24 లోగా తమ దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ హెచ్టిటిపిఎస్://టీజీఒ బి ఎం ఎస్ సిజిజిగొ.ఇన్



లో నమోదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ప్రజావాణికి 142 దరఖాస్తుల రాక

### అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మార్చి 16 (జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, 142 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 56, డీఆర్డీఓకు ? 20, జిల్లా పంచాయతీ కార్యాలయం 14, గృహ నిర్మాణ శాఖకు 13, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 7, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారి, జిల్లా వైద్యాధికారి, మైనింగ్ శాఖ అధికారి, ఎక్సైజ్ అధికారి, సెస్ ఎండీకి రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర ఆలయం, ఈఈ ఆర్ అండ్ బీ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సబ్ రిజిస్టర్ ఆఫ్ సిరిసిల్ల, ఎస్పీ కార్యాలయం కు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు.ఇట్టి ప్రజావాణిలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు ఆయా శాఖల తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ వార్డును సుందరంగా తీర్చిదిద్దుతా

### కౌన్సిలర్ భాకం సాయికిరణ్



**సుల్తానాబాద్,మార్చి 16(జనంసాక్షి) :**
ఆరవ వార్డును సుందరంగా తీర్చిదిద్దుతానని ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ అన్నారు. సోమవారం,ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 6వ వార్డులో పలు కార్యక్రమాలు నిర్వహించారు.రోడ్డుకు అడ్డంగ ఉన్న చెట్లను తొలగించేందుకు కరెంట్ సిబ్బందితో మాట్లాడి చర్యలు చేపట్టారు. పారిశుద్ధ్యం తో పాటు వివిధ రకాల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో ఆరవ వార్డును, ఆదర్శ వార్డుగా, తీర్చిదిద్దుతానని,బాకం సాయికిరణ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్ మున్సిపల్ సిబ్బంది ఆనంద్,రమేష్ తో పాటు దేవేందర్ కుమార్,అరేపల్లి సుహాన్ రాజ్, అరేపల్లి కిరణ్,అరేపల్లి హేమన్ రాజ్, మామిడీ పల్లి శ్రీకాంత్, కొంగ్ర ప్రణయ్, దుర్గయ్య, రాహుల్, వినయ్,మణి పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్!

### - సొంత ఖర్చులు 30 వేల తో పాఠశాలకు పెయింటింగ్



**సుల్తానాబాద్,మార్చి 16 (జనంసాక్షి) :**
మున్సిపాలిటీ 6వ వార్డులోని ప్రాథమిక పాఠశాలలో దాదాపు,30,000 తన స్వంత ఖర్చులతో 6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్, పాఠశాల పిల్లల కోసం గోడలపై అందమైన ఆర్ట్స్ వేయించడం స్పోర్ట్స్ డ్రెస్‌లను అందజేయడం జరిగింది.పిల్లలు చదువులోనే కాకుండా క్రీడలలో కూడా ముందుకు రావాలని, వారిలో ఆత్మవిశ్వాసం పెరగాలని సూచించారు.ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న మంచి మనసున్న నాయకుడు బాకం సాయి కిరణ్ అని 6వ వార్డు ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమములో పాఠశాల టీచర్ సునీత,న్యాతరి దేవేందర్ కుమార్,దుర్గయ్య, ఆరెపల్లి హేమన్ రాజ్,కొంగ్ర ప్రణయ్,రాహుల్,వినయ్,శ్రీను వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### ఈద్గా కబ్రస్థాన్ చదును చేయిస్తున్న కౌన్సిలర్ తొ ర్రికొండ ప్రభాకర్!!

**సుల్తానాబాద్,మార్చి 16(జనంసాక్షి) :**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలో భాగంగా సోమవారం స్థానిక ఈద్గా కబ్రిస్తాన్లో 9వ వార్డు కౌన్సిలర్ తొ ర్రికొండ ప్రభాకర్ జెసిబి బ్లేడ్ బండితో చదును చేయించారు.అంతేకాకుండా మున్సిపల్ సిబ్బందిచే ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ సందర్భంగా తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున ప్రార్ధనలో పాల్గొంటారని,ఈద్గా కబ్రిస్తాన్లో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించి చదును చేయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ తో పాటు ఈద్గా కబ్రిస్తాన్ అధ్యక్షులుపహీం, ఉపాధ్యక్షులు నయీం, సభ్యులు సంధాని, బాబర్,మోబిన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ కు, పహీమ్, నయీమ్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులకు బంగారు పతకాలు



**పెద్దపల్లి,మార్చి 16(జనంసాక్షి) :**
కరీంనగర్ జిల్లా కొత్తపల్లి ఓకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో పెద్దపల్లి పట్టణ కేంద్రంలోనీ గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఎన్. సాద్వి జెస్వి, జె. సాత్విక్,శ్రీయన్ మరియు సన్యా జనత్ నాలుగు బంగారు పతకాలు.ఎన్.సాన్వి జెస్వి, పి. సహస్ర, పి. సాయి వర్షిత్ మూడు రజిత పతకాలు ,ఎం.సుప్రత్, ఏ.రీతిక్,జి. ప్రతిక్షి, జె. సహస్ర,బి.ఆరాధ్య,శ్రీ ఆధ్య ఆరు కాంస్య పతకాలు సాధించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ రాష్ట్ర కరాటే వైస్ ప్రెసిడెంట్ (ఓకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ) నిర్వాహకులు కె. వసంత్ కుమార్ చేతులమీదిగా మెడల్స్ ప్రశంస పత్రాలు అందుకున్నారు.ఈ విషయం పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థుల్లోని ప్రతిభ ను, కరాటే లో వాళ్లకు ఉన్న నైపుణ్యాన్ని, క్రమశిక్షణని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, కరాటే కోచ్ ప్రవీణ్,పీఈటీలు అజయ్ కుమార్,మంజుల పాల్గొన్నారు.

## రంజాన్ పవిత్ర మాసం ముస్లిం లకు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగి ఉంటుంది

### ○రంజాన్ పండుగ సందర్భంగా..ముస్లింలు ప్రార్ధన చేసుకోవడానికి ఏర్పాట్లు చేయాలి..

### ○ నగర పాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి..



గోదావరిఖని, జనంసాక్షి :
పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం లు ప్రార్ధన చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని రామగుండం నగరపాలక మేయర్ మహంకాళి స్వామి అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 4 ఇంక్లైన్ ఈద్గాను ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఈద్గా వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈద్గా ప్రాంగణంలో శుభ్రత, తాగునీటి సదుపాయం, లైటింగ్, పారిశుధ్య ఏర్పాట్లు, పార్కింగ్ తదితర అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.రంజాన్ పవిత్ర మాసం ముస్లిం లకు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగి ఉందని, ఈ సందర్భంగా వారు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించుకునే విధంగా ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తారని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే ఎల్లప్పుడూ మైనార్టీ సోదర సోదరీమణుల అభ్యున్నతికి కట్టుబడి ఉంటారని, వారి సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అండగా నిలుస్తారని చెప్పారు. అదేవిధంగా రామగుండం నియోజకవర్గంలోని అన్ని ఈద్గాల అభివృద్ధికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి మరిన్ని సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మైనార్టీ నాయకులు, మసీదుల కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఉగాది పండిత పురస్కారం అందుకున్న జగన్నాథాచార్యులు



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 16 (జనంసాక్షి) :** పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి జగన్నాథాచార్యులు ఉగాది పండిత పురస్కారం అందుకు న్నారు. ఆదివారం హైదరాబాదు చంద్రపురి కాలనీలోని శ్రీవైష్ణవ సదనమ్ ఎస్వీఎస్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు, దినచర్య, పండిత సత్కారాలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసింహాచార్య స్మారక పాంచరాత్ర ఆగమ ఉగాది పురస్కారాన్ని శ్రీవైష్ణవ సేవా సంఘం రాష్ట్ర సభ్యుల చేతుల మీదుగా జగన్నాథాచార్యులు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి పురస్కారాన్ని అందజేశారు. జగన్నాథాచార్యులు ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాల్లో అనేక ప్రతిష్టలు, బ్రహ్మోత్సవాలు, వైదిక కార్యక్రమాలు చేపట్టారని నిర్వహకులు తెలిపారు. ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు కండ్లకుంట యాదగిరిచార్యులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామచంద్ర రామానుజ జీయర్‌స్వామి, మరిగంటి కులశేఖరచార్యులు, శ్రీనివాసాచార్యులు, డాక్టర్ అద్దంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ ధరలు పెంపుపై సిపిఐ నాయకులు నిరసన



**గన్నేరువరం, మార్చి 16 (జనంసాక్షి):**గన్నేరువరం మండల కేంద్రంలో సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు గ్యాస్ సిలిండర్ ధరలు పెంపు పై సిపిఐ నాయకులు గన్నేరువరం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ రెండు దేశాలు ఇరాన్ పై దాడులు కొనసాగిస్తున్న ఈ నేపథ్యంలో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల అంజిరెడ్డి, మండల సహాయ కార్యదర్శులు పిప్పల కనుకయ్య, కూన మల్లయ్య, గన్నేరువరం గ్రామ శాఖ కార్యదర్శి బొమ్మకంటి అంజయ్య చారి, మండల నాయకులు ఎండీ నయ్యుం, రాపోలు రాజమల్లు, చొక్కాల శ్రీనివాస్, సామ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

### గాలికుంటు నివారణ టీకాల ప్రచార రథం ప్రారంభం

### కలెక్టర్ గరిమ అగ్రవాల్




**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మార్చి 16 (జనం సాక్షి);**పశువుల సంరక్షణకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం ఆద్వర్యంలో సిద్ధం చేసిన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పశువుల పెంపకందారులు తమ జీవాల ఆరోగ్య సంరక్షణ, ఆర్థికంగా నష్ట పోకూడదనే ఉద్దేశంతో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా వేయిస్తుందని పేర్కొన్నారు. పెంపకందారులు ముందస్తుగా టీకాలు వేయించి, రోగాల బారి నుంచి జీవాలను రక్షించాలని సూచించారు. అన్ని పాడి పశువులు, నాలుగు నెలల వయసు దాటిన ఎద్దులు, దూడలకు పశువుల పెంపకందారులు, రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, పశు వైద్య డాక్టర్లు, సిబ్బంది 26 టీమ్ లుగా ఏర్పడి వచ్చే నెల ఏప్రిల్ 9వ తేదీ వరకు టీకాలు వేస్తారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రచార రథంతో అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే వెనక్కి తీసుకోవాలి

### ఐఎఫ్టీయు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ

యైటింక్లయిన్ కాలనీ మార్చి 16 (జనంసాక్షి): భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నాలుగు లేబర్ కోడ్స్ ,ను తక్షణమే పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సుమారు రెండు గంటల పాటు ధర్నా చేసి కలెక్టర్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను 2019-20 మధ్యకాలంలో పార్లమెంట్ చేత ఆమోదింప చేసుకొని 2025 నవంబర్ 1న నోటిఫై చేసిందని నోటిఫై చేసిన కోడ్స్‌ను 2026 ఏప్రిల్ ఒక నుండి అమల్లోకి తెస్తామని ప్రకటించిందని ఈ పరిస్థితుల్లో దేశ కార్మిక వర్గంతోపాటు తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకమైవని వారి మౌలిక హక్కులు అననానికి దోహదం చేసే లేబర్ కోడ్స్‌ను పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 16 నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్స్‌ను అమలు చేయమని తీర్మానం చేసి కేంద్రానికి కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న కార్మిక చట్టాలలో 29 రకాల కార్మిక చట్టాలను క్రోడీకరించి నాలుగు లేబర్ కోర్సును రూపొందించిన విషయం తెలిసిందేనని లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే గత చట్టాల్లో ఉన్న అరాకొర కార్మిక వర్గ ప్రయోజనాలు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందకుండా పోతాయని కార్మికుల మౌలిక జీవనాధార హక్కులైన




కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం, 8 గంటల పని దినం సమ్మె చేసే హక్కు యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కు యాజమాన్యంతో కానీ ప్రభుత్వంతో కానీ నెగోషియేషన్ జరిపే హక్కులకు దూరమయ్యే ప్రమాదం తీవ్రంగా పొంచి ఉందన్నారు. కోట్లాదిమంది కార్మికులు లేబర్ కోడ్స్ వలన కార్మికుల జాబితా నుండి తొలగించబడతారన్నారు. కార్మికులు వారి పని స్థలాల్లో తగిన రక్షణ భద్రత లేక అనేకమంది మృత్యువాత పడుతున్న విషయం తెలిసి ఒదేన ని, పాత చట్టాల్లో ప్రమాదకరమైన పరిశ్రమల్లో తనిఖీ వ్యవస్థ ద్వారా పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉంటూ వచ్చిన కానీ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద తగిన స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శి బి. అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, రాజేశం, ఎం. దుర్గయ్య, ఎం. కొమరయ్య, బతుకుల రాజన్న,, డీ. బుచ్చమ్మ, డి. రాజేశం, ఎం. కాంతయ్య, కే. ఎల్లయ్య, పెరిక వెంకటస్వామి, ఆర్ రాయమల్లు, శోభన్ బాబు, కే. మల్లేష్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల ప్రాణాలతో చెలగాటం వద్దు.. -వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలి

### బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్( బిఎంఎస్) యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులైన చేరిన తోట కుమార్ జనరల్ అసిస్టెంట్, ఆహ్వానం పలికిన బిఎంఎస్ శ్రేణులు.
సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర కార్యాలయంలో గోదావరిఖని ముఖ్య కార్యకర్తల సమావేశం అతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూసుదీర్ఘమైన 136 సంవత్సరాల చరిత్ర కలిగిన మినీ రత్న మహారత్న నవరత్న కంపెనీలలో ఒకటిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన సింగరేణి సంస్థలో,భూగర్భ గనులలో రాత్రింబవళ్లు కష్టపడి రాష్ట్రానికి దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి కార్మికులు, ఎదురుచూస్తున్న మెడికల్ బోర్డు నిర్వహణ మెడికల్ బోర్డు నిర్వహించలేని యాజమాన్యం దానికి వత్తాసు పలుకుతున్న గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఖరిని కార్మికులు ప్రశ్నించాలని కోరినారు, తక్షణమే బోర్డు నిర్వహించుటకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.
?ముఖ్య అంశాలు ?ఆరోగ్య సంక్షోభం: గనుల్లో పని చేయడం వల్ల కార్మికుల శరీర భాగాలు దెబ్బతిని, తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. వారికి తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి, అనారోగ్య కారణాలతో పదవీ విరమణ పొందే వారికి న్యాయం చేయాలి.హామీల అమలు ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన



సొంత ఇంటి హామీని వెంటనే అమలు చేయాలి. కార్మికుల కుటుంబాలకు నిలువ నీడ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ?కారుణ్య నియామకాలు: తండ్రి ఉద్యోగం వస్తుందన్న ఆశతో, సరైన చదువు అందక ఇబ్బంది పడుతున్న కార్మికుల పిల్లల భవిష్యత్తు కోసం కారుణ్య నియామకాలను ఎటువంటి జాప్యం లేకుండా చేపట్టాలని డిమాండ్ చేసినారు. లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపినారు.సమావేశంలో పాల్గొన్న ఆకుల హరిణ్ సెంట్రల్ ట్రెజరర్, మాదాసి రవీందర్ కేంద్ర కార్యదర్శి, సాయవేణి సతీష్ ఏరియా కార్యదర్శి.ఎ, వడ్డేపల్లి కుమారస్వామి ఉపాధ్యక్షులు మేడ రామ్మూర్తి, జాయింట్, ఎల్లావుల కోటయ్య, బోడకుంట రాజేశం, నీలం శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, ముత్యంరావు, మేడ అజయ్ కుమార్, వంశి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

**గన్నేరువరం, మార్చి 15 (జనంసాక్షి):** మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు, ప్రస్తుతం ఉప సర్పంచ్ మహంకాళి ప్రభాకర్, బీజేపీ నాయకులు సర్పంచ్ భర్త తాడూరి వెంకటరమణా రెడ్డి, గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తిమ్మాపూర్ ప్రజా భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన నాయకులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి,నాయకులు అలువాల కోటి,అట్టికం శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**గన్నేరువరం, మార్చి 16 (జనంసాక్షి):**గన్నేరువరం మండలం గుండ్లపల్లి స్టేజి వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎస్ఐ జి. నరేందర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం గుండ్లపల్లి గ్రామానికి చెందిన కొమ్ము రాజ్ కుమార్, శ్రీకాంత్ లు ద్విచక్ర వాహనంపై గుండపల్లి స్టేజి రోడ్డు మూలమలుపు క్రాస్ చేస్తున్న సమయంలో కరీంనగర్ నుండి హైదరాబాద్ కు వెళ్తున్న టాటా పంచ్ కారు దూసుకెళ్లి బైకును ఢీ కొట్టింది. ఈ క్రమంలో బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు రోడ్డు పై కింద పడ్డారు. హుటాహుటిన స్థానికులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కొమ్ము రాజ్ కుమార్ వయస్సు (26) మృతిచెందగా మరో వ్యక్తి శ్రీకాంత్ తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడు పెద్దమ్మ కుమారుడు వేలుపుల తిరుపతి ఫిర్యాదు మేరకు కారుని అజాగ్రత్తగా అతివేగంగా నడిపిన వ్యక్తి మల్లోజుల అన్వేష్ పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

## నేడు హైదరాబాదులో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయండి: వెంకట్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17 (జనం సాక్షి)**మంగళవారం హైదరాబాద్ లో జరిగే గీత కార్మికుల మహాధర్నా ను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు.కల్లు గీత వృత్తి రక్షణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2026-27 బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న ఇందిరా పార్క్ వద్ద ధర్న చేస్తున్నామని దీనికి జిల్లాలో గీత కార్మికులు తరలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సైదగౌని వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం కామారెడ్డి లో జరిగిన సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారు అవి కూడా డబ్బులు లేవనే పేరుతో విడుదల చేయలేదు. కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో నైనా 5 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని, ప్రభుత్వంపై మరింత ఒత్తిడి చేసి హక్కులు సాధించేందుకు రాష్ట్ర కార్యవర్గం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద రేపు జరిగే మహా ధర్నా పూనుకుందని ఈ ధర్నా కు గీత గౌడ కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు రాష్ట్ర బడ్జెట్ లో కల్లుగీత కార్పొరేషన్ కు 5000 కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని.కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలి.పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని,50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలని,నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను నెలకొల్పాలని, నేక్లెస్ రోడ్డు లో మూసివేసిన నీరా కేఫ్ ను వెంటనే తెరిపించాలని,నందనములోని ప్రాజెక్ట్ కు తగిన నిధులు కేటాయించి ప్రారంభించాలని,చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలని,కల్లుగీత సొసైటీలను బలోపేతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం సొసైటీ 20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని.సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని.కల్లులోని పోషకాలను, ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలని,విద్య,ఉద్యోగం,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ,లిక్కర్ షాపుల్లో గౌడులకు 25శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని,ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం నెలకొల్పాలని, జనగామ జిల్లాకు పావన్న పేరు పెట్టాలని.కల్లు షాపులపై నార్కోటిక్స్ ఎక్సైజ్ దాడులను అరికట్టాలని,.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ జిల్లా కార్యదర్శి రాజా గౌడ్, ఉపాధ్యక్షులు మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి నా వంతు సాయం చేస్తా సురభి వెంకట్రావు



**ముస్తాబాద్ మార్చి 16( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల బందనకల్ గ్రామానికి చెందిన సురభి వెంకట్రావు బదనకల్ గ్రామ సర్పంచ్ . పాలకవర్గం గ్రామ సిబ్బందికి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది.సురభి వెంకట్రావు మాట్లాడుతూ సర్పంచ్ గా గెలుపు పొందిన తర్వాత మూడు నెలల కాల వ్యవధిలో సర్పంచ్ , పాలకవర్గం గ్రామంలో ఉన్న సమస్యలను సిబ్బందికి తెలుపుతూ ప్రజల అవసరాన్ని గుర్తించి పనులు వెంట వెంటనే పూర్తి చేస్తూ ప్రజల మన్ననాలు అందుకుంటున్నారని వీరి సేవలనుకొనియాడినారు వీరికి గ్రామ తరపున నా వంతు ఏ విధంగా సహాయం కావాల్సిన తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామ ప్రజలకు మీ సేవలు అందించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపి ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దడానికి మీరు చేస్తున్న ప్రయత్నాలకు మా వంతు సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ తుపాకుల రవి గౌడ్, మా రెడ్డి వెంకట్ రెడ్డి, యాదగిరి గౌడ్, శరత్ గౌడ్ ,శ్రీనివాస్ సౌమ్య, అనూష, కనుక, లక్ష్మి వార్డు మెంబర్లు , గ్రామ సిబ్బంది సీనియర్ నాయకులు కొమ్మట వెంకటయ్య, కొమ్మాట పోచయ్య, వేణుగోపాలరావు, బెరుగు నవీన్ ,తదితరులు పాల్గొని శాలువాతో సత్కరించడం జరిగింది

## అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి

### అంగన్వాడి యూనియన్ మండల అధ్యక్షురాలు మంజుల



**కమ్మర్పల్లి మార్చ్ 16(జనంసాక్షి )** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం రోజున ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్ళకుండా అంగన్వాడి యూనియన్ మండల అధ్యక్షురాలు మంజుల ను ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ నేటి అసెంబ్లీ సమావేశంలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు నెలకు 18 ల వేతనం ఇవ్వాలని ప్రభుత్వ పాఠశాలతో సమానంగా అంగన్వాడి కేంద్రాలకు మార్చి 16 నుండి ఒక పుట బడి విధానాన్ని కొనసాగించాలని మే ఒకటి నుండి 31 వరకు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఇద్దరికీ ఒకేసారి ఎలాంటి ఆటంకాలు లేకుండా మొత్తం సెలవు ప్రకటించాలని. ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాలలోనే నిర్వహించాలి ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## ఎల్లంపల్లి కాల్వకు గండి కొట్టే ప్రయత్నం చేసిన దుండగులు



**రుద్రంగి మార్చి 16( జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం గుర్తుతెలియని దుండగులు ఎల్లంపల్లి కాల్వకు నీరు వెళ్లే తూము వద్ద తలుపు చెక్క అడ్డుపెట్టడంతో పక్కన ఉన్న పొలాల వైపు కు గండి కొట్టే ప్రయత్నం చేశారు. దీంతో ఎల్లంపల్లి నీరు నాగారం చెరువులోకి చేరుకోవాల్సిన నీరు వృధాగా పొలాల వెంబడి వెళ్లడంతో పంట నష్టం జరిగి రైతులకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు కెనాల్ దెబ్బతినడం పంట పొలాలకు సాగునీరు సకాలంలో అందకపోవడం జరుగుతుందని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఇరిగేషన్ డి. ఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రుద్రంగి పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఎల్లంపల్లి కాలువ వద్దకు వెళ్లి దర్యాప్తు చేపట్టగా ఎల్లంపల్లి నుండి వచ్చే నీరు నాగారం చెరువులోకి వెళ్లే కెనాల్ తూము వద్ద గుర్తుతెలియని దుండగులు గండి కొట్టడంతో పక్కన ఉన్న పంట పొలాలతో పాటు కెనాల్ దెబ్బ దెబ్బతింటుందని అంత దూరం నుంచి వచ్చే నీరు నాగారం చెరువులోకి సకాలంలో చేరదని ఇలాంటి చర్యలు ఎవరు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కెనాల్ వెంబడి అప్రమత్తతో ఉండి సాగుకు నీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వీరు వెంట రుద్రంగి ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి, గ్రామ సర్పంచ్ గండి నారాయణ, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య స్థానిక ఎస్ఐ మోతి రామ్ నాయక్, నాయకులు ఎర్రం గంగ నరసయ్య, శ్రీరాముల రాజా నరసయ్య, ఎర్రం భూమయ్య తదితరు ఉన్నారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలి :దశరథ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 16 (జనం సాక్షి)**సోమవారం కామారెడ్డి జిల్లా. ఏఐటీయూసీ. అనుబంధ సంఘం. సివిల్ సప్లై అమాలి సమావేశం సదాశివ నగర్ గోధాము నిర్వహించడం జరిగింది. సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు. ఎల్. దశరథ్. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజ్. సివిల్ సప్లై అమాలి జిల్లా కార్యదర్శి బాజీ జిల్లా కోశాధికారి మైపాల్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ కృష్ణ నాయకులు రవి భూమయ్య హనుమాన్లు సివిల్ సప్లై హమాలీలు పాల్గొన్నారు పెరిగిన ఈ సందర్భంగా మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని ఈఎస్ఐ పగడ్బందీగా అమలు చేయాలని మహిళా స్లీపర్స్ లో కనీస వేతనాలు ఇవ్వాలని, పిఎఫ్ ఇవ్వాలని ఈఎస్ఐ కట్ చేయాలని, అలాగే జిల్లాలో సొంత గోదాం నిర్మించాలని 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు కనీస 6000 రూపాయలు ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ద్వారా డిమాండ్ చేశారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి వార్షిక మహోత్సవం



**రుద్రంగి మార్చి 16( జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో గల అయ్యప్ప స్వామి ద్వితీయ వార్షికోత్సవం ను పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అయ్యప్ప స్వామి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివారి కి పుణ్యా వచనం, పంచామృత అభిషేకం అర్చన వేదమంత్రోచ్చారణతో ఘనంగా వార్షికోత్సవాన్ని నిర్వహించారు.అలాగే కి ప్రత్యేక పూజలు హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, ఆలయ చైర్మన్ అట్టే పెల్లి మల్లేశం దంపతులతోపాటు, కాసోజి గణేష్, పిల్ల మారపు కమలాకర్, భక్తులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి శ్రీధర్ బాబు



**ముత్తారం మార్చి 15(జనంసాక్షి)** మండల కేంద్రంలో సుధాటి సంపత్ రావు కుమారుడి వివాహం ఆదివారం అంగరంగవైభవంగా నిర్వహించారు.ఈ వివాహ వేడుకల్లో రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన దంపతులు ఒక్కరినొక్కరు అనున్యంగా జీవించాలని ఆకాంక్షించారు,కేశనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బక్కతట్ల కుమార్ కుమారుడి దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో వివిధ కారణాలతో ఇటీవలే మరణించిన తూటి లక్ష్మణ్,మల్యాల రాజయ్య,కేతిరి లక్ష్మిల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,సర్పంచులు గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు

## జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులుగా నరేంద్ర చారి నిమకం



**ముస్తాబాద్ మార్చి 16( జనం సాక్షి)**బీసీ సాధికారిత సంఘం. జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులుగా నరేంద్ర చారిని నియామకం చేసిన బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షులు పొలాస నరేందర్ .బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్. ఈ సంధర్భంగా నరేంద్ర చారి మాట్లాడుతూ. నామిద నమ్మకంతో నాకు బీసీలను జాగృతం చేసే క్రమంలో నాకు ఈ బాధ్యతలను అప్పగించి, అవకాశం కల్పించిన బీసీ సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## తాసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి నిరసన



**ముస్తాబాద్ మార్చి 16( జనం సాక్షి)**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు , రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అర్ధ నగ్న ప్రదర్శన తో ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయింది. మండలంలో రైతులు భూమిని నమ్ముకుని వ్యవసాయం చేస్తుంటే చేతికొచ్చే పంట వ్యవసాయానికి నీరు లేక ఎండిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్టు ఏవరిస్తుంది. రైతుబంధు ఇంతవరకు కూడా వెయలేదు వికలాంగులకు వృద్ధులకు ,వితంతులకు, పింఛన్లు పెంచుతామని ఎన్నికల్లో మాట ఇచ్చి మాట తప్పుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. అర్ధ నగ్నంగా ప్రదర్శనతో ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా నాయకులు ఏళ్ల గిరిధర్ రెడ్డి,పోతుగల్ ఉపసర్పంచ్ కోల కృష్ణ,చిట్టినేని శ్రీనివాస్ రావు, చిగురు వెంకన్న,మహేష్,గూడ బాల్ రెడ్డి,మీస స్వామి,అనిల్, దీటి సత్యం, సత్యం రెడ్డి,వార్డు మెంబర్ వేణు గోపాల్, శ్రీనివాస్ రెడ్డి,పెద్దూరి శ్రావణ్,కర్ణాకర్,వెంకటేష్ బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## సర్టిఫికెట్ల జాప్యంపై ఆగ్రహం విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని బిజెపి డిమాండ్



**రుద్రంగి మార్చి 16 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో సోమ వారం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, పెన్షన్ల పెంపు, కళ్యాణ లక్ష్మి మరియు రైతు భరోసా వంటి పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైందని, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కల్పనను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయంలో కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో జరుగుతున్న జాప్యం వల్ల విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కర్ణవత్తుల వేణు, మల్యాల శ్రీనివాస్,గండి శ్రీనివాస్,బలగం శ్రీధర్, అల్లూరి అశోక్ రెడ్డి,లౌద్య శ్రీనివాస్, అక్కినపల్లి నర్సయ్య, బాసని దయానందం, మరిపెల్లి దశరథం, రాచకొండ గంగ నరసయ్య, గసికంటి వెంకటి, చెట్పల్లి జనార్ధన్, కాసోజు వంశీ, మోతె నితిన్, నెవురి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కి బీజేపీ ఆధ్వర్యంలో వినతి పత్రం

**కథలాపూర్, మార్చి 16,(జనం సాక్షి )**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈరోజు కథలాపూర్ మండల కేంద్రంలో మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి అనంతరం స్థానిక తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,మల్యాల మారుతి,యువమోర్చ నాయకులు కాసోజీ ప్రతాప్ మాట్లాడుతూ నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం హామీలను తక్షణమే అమలు చేయాలని అలాగే మండల రెవెన్యూ అధికారిగా మీ పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బిజెపి తరఫున వినతి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి,వృద్ధప్తా, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు పేదలకు గృహ నిర్మాణ పథకం,రైతులకు రైతు భరోసా,భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటివరకు అమలుకు కావడం లేదు.ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పుపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం 6ఆరు గ్యారెంటీల పేరుతో ఆరు అబద్ధాలు 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి ఏదీ కూడా సక్రమంగా నిర్వహించలేక ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతతో కొట్టుమిట్టాడుతోంది రైతుకు రాని



భరోసా,కలగానే సొంతం గృహం,చీకట్లు నింపిన గృహ జ్యోతి,అందని చేయూత,కానరాని యువ వికాసం,మహాలక్ష్మి అని మోసం వీటన్నింటిని చెప్పుకొని మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికైనా వీటన్నింటిని అమలు చేయాలి లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులని ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్రి సత్యం,బండ అంజయ్య,పిడుగు ఆనంద్ రెడ్డి,సర్పంచులు మల్యాల రమేష్,చిందం సుధాకర్ కంటే రాజం,నరెడ్ల రవి, కథలాపూర్ మహేష్,గడ్డం జీవన్ రెడ్డి,జిల్లా సత్యం,వొడ్డెటి సునీల్,ఉపసర్పంచ్ బొమ్మ మధు,పచ్చిమట్ల గంగాధర్,దారావత్ రాంసింగ్, లోక్య నాయక్,కల్లెడ ప్రసాద్, మల్యాల శ్రీకర్,వినయ్, లింగమూర్తి, భూమయ్య,నరేష్,రాజేష్,సాయిరెడ్డి,మహేష్,నరేందర్,నరేష్,రాజేష్,సాయి,రాజేష్,ప్రశాంత్,నవీన్,ప్రవీణ్,సత్యం,పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ బాంబు దాడులను ఖండించాలి

**చిగురుమామిడి మార్చి 16(జనంసాక్షి):**ఇరాన్ పై అమెరికా ,ఇజ్రాయిల్ బాంబు దాడులను కేంద్ర బిజెపి ప్రభుత్వం ఖండించాలని,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనం వీడాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అందే స్వామి,సీపీఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డిలు తెలిపారు.సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని,గ్యాస్ కృత్రిమ కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేస్తూ కాళీ సిలిండర్ లతో ధర్నా,రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ బాంబు దాడులను తీవ్రంగా ఖండిస్తూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యం వల్ల పెరిగిన వంటగ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో గ్యాస్ సరఫరా తగ్గి, ధరలు సామాన్యుడికి భారంగా మారాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ దాడులను తక్షణమే ఆపాలని,యుద్ధ వాతావరణం పేరుతో కేంద్రం పెట్రోలియం ఉత్పత్తులు,గ్యాస్ ధరలను విపరీతంగా పెంచుతుందని మండిపడ్డారు.గ్యాస్ కొరతను నివారించి,పాత ధరలకే సిలిండర్లను అందించాలని డిమాండ్ చేశారు.అంతర్జాతీయ పరిణామాలను అంచనా వేయడంలో కేంద్రం బీజేపీ ప్రభుత్వం విఫలమైందని సిపిఐ నాయకులు విమర్శించారు.రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం



విడ్డూరంగా గ్యాస్ గోదాముల వద్ద ప్రజలు క్యూలో ఉంటూ నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. హోటల్,హాస్టల్లో గ్యాస్ లేక నానా ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు.యుద్ధలతో ప్రాణ నష్టం జరుగుతుందని,దీంతో సామాన్యుడు పై పెనుబారం పడుతుందని చెప్పారు.సిపిఐ నాయకులు రోడ్డుపై రాస్తారోకో చేయడంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.ఎస్సై పృధ్వీధర్ గౌడ్ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకొని సిపిఐ నాయకులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ గోలి బాపురెడ్డి,మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య,నాయకులు గూడెం లక్ష్మి,అందే చిన్నస్వామి,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, మావురపు రాజు,గందె కొమురయ్య,కయ్యం తిరుపతి,ఉస్మాన్ పాషా,అనువోజు జనర్దన్,నేరెళ్ల మొండయ్య,కోతి కనుకయ్య,చందబోయిన కనుకయ్య,మ్యాదరి పోచయ్య,వంగ మల్లయ్య,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన రానవేణి వెంకటరాజం సతీమణి రానవేణి అంజమ్మ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి వారి తనయులైన రానవేణి లక్ష్మణ్ , వేణు, సతీష్ ,రమేష్ లను కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్, కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, అంబీరు శ్రీనివాస్, కిషన్ రెడ్డి, కుక్క రవి, వార్డు సభ్యులు పంజా సాయిరాం గౌడ్ ,ఇనగంటి శ్రావణ్, లల్లు, చాట్ల గట్టయ్య , చాట్ల రాయమల్లు తదితరులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



## గ్రామపంచాయతీ కార్మికులను సన్మానించిన సర్పంచ్



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామ సర్పంచ్ ఇటుకల స్రవంతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్మికులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అలాగే వారికి గిఫ్ట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుర్శెట్టి నాగమణి, వార్డు సభ్యులు పర్లపెల్లి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు సోలార్ వెలుగులు

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని కన్నాల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు రెన్యూ ఫౌండేషన్ సహకారంతో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారుగా 6 లక్షల విలువచేసే లైటింగ్ లైవ్స్ ప్రాజెక్టు ద్వారా 7.5 కిలోవార్ట్స్ రూఫ్ టాప్ సిస్టం సోలార్ ప్యానల్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి పాఠశాలలకు అందించనున్నారు. దీనికి సంబంధించిన ప్రోసిడింగ్ పేపర్లు సోమవారం సర్పంచ్ గుడిసె గట్టయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదె దివ్య సంజీవరెడ్డి, వార్డు సభ్యులు ముసుకుల కృష్ణవేణి, కావటి రజిత, వంగలకీర్తన, రామగిరి సంపత్, పంచాయతీ సెక్రటరీ మధుకర్, ఈ ప్రాజెక్టు ఆఫీసర్ బి. ప్రేమ్ చందు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని CITU లేబర్ ఆఫీస్ ఎదుట ధర్నా




**కరీంనగర్ క్రైమ్ మార్చి16 ( జనం సాక్షి )** తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి రూ.10 లక్షలు, సహజ మరణానికి 2 లక్షలకు పెంచుతూ, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ మూడు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 12 ను జూలై తేది: 22-07-2025న విడుదల చేసింది. జీఓ విడుదల చేసిన రెండు రోజులకే ట్రెయిల్ బ్లైజర్ అనే బ్రోకర్స్ సంస్థ ద్వారా ద్వారా రూ.346 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు బదిలీ చేశారు. కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేని సిఎస్ సి హెల్త్ టెస్టులు చేస్తూ రూ.500 కోట్లకు పైగా ఆ సంస్థకు ఇచ్చి వెల్ఫేర్ బోర్డు సెస్సు నిధులు దుబారా చేశారు. కేంద్ర చట్టం, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు, సిఎస్సి సంస్థకు వందల కోట్లు కట్టబెట్టడం అన్యాయం .1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి వారి నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులను ఖర్చు చేయాలి. కానీ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించకుండా ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములను అప్పగించి కార్మికుల నోట్లో మట్టిగొడుతున్నారు రాష్ట్రవ్యాప్తంగా 2009 నుండి 2025 వరకు బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులు 28 లక్షల మంది ఉండగా, 15 లక్షల మందిని మాత్రమే రెన్యువల్ చేసి ఒక్కొక్క కార్మికుడికి ప్రీమియం రూ.2,309/-ల చొప్పున 15 లక్షల మంది కార్మికులకు రూ.346.36 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టారు. 13 లక్షలకు పైగా కార్మికుల కార్డులు రెన్యువల్ చేయకుండా వారికి అన్యాయం చేస్తున్నారు. ప్రస్తుతం బోర్డు అమలు చేస్తున్న 12 రకాల స్కీముల్లో 3 మాత్రమే ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చి, మిగతా స్కీములు వివాహ కానుక, ప్రసూతి కానుక, హాస్పిటల్ ఖర్చులు, దహన సంస్కారాల ఖర్చుల వంటి తదితర స్కీములను ప్రభుత్వం, బోర్డు అధికారులు కార్మికులకు అందకుండా చేస్తున్నారు. కార్మికులకు హెల్త్ టెస్ట పేరుతో సిఎస్సి సంస్థకు రూ.500 కోట్లకు పైగా దోచి పెట్టారు. కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలు సకాలంలో ఇవ్వకుండా, కొత్త సంక్షేమ పథకాలు పెట్టకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది.కావున ప్రభుత్వం వెంటనే జీఓ నెం. 12ను సవరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి. పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ కు నిధులు వెంటనే విడుదల చేయాలి. రెన్యువల్ కాని 13 లక్షల మంది కార్మికుల లేబర్ కార్డులను యుద్ధప్రాతిపదికన రెన్యువల్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈ అసెంబ్లీ సమావేశాల్లో మా డిమాండ్స్ పరిష్కారం చేయాలని లేనిచో 30 తేదీన ఛలో అసెంబ్లీ కార్యక్రమం చేపడుతామని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్, జిల్లా కోశాధికారి వట్టి జగదీష్,జిల్లా ఉపాధ్య క్షులు జంబుకం వెంకన్న,పళ్ల తిరుపతి,మల్లారెడ్డి,జిల్లా సహా య కార్యదర్శి రావుల చక్రపాణ ి,నాయ కులు ఎగిత రమేష్, ముడిమడుగుల మల్లేశం,పాతూరి లింగారెడ్డి,జంబుకం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2027 జనాభా లెక్కలపై అవగాహన కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 16 (జనం సాక్షి)**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రెండవ రోజు సంబంధిత అధికారులకు ట్రైనర్లు డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ కార్యాలయం నుండి డి. వెంకట రమణ , వి. రాజ్‌కుమార్ లు పలు అంశాలపై అవగాహన కల్పించారు.2027 జనాభా లెక్కల నిర్వహణలో భాగంగా సంబంధిత అధికారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనాభా లెక్కల నిర్వహణ విధానం, చట్టపరమైన నిబంధనలు, అధికారుల బాధ్యతల పై వివరంగా తెలియజేశారు.ఈ సందర్భంగా 2027 జనాభా లెక్కల పరిచయం, జనాభా లెక్కల అధికారుల పాత్ర, చట్టపరమైన నిబంధనలు, నిధుల నిర్వహణ, మానవ వనరుల వినియోగం ప్రచార కార్యక్రమాలపై ట్రైనర్లు వివరించారు. జనాభా గణనకు సంబంధించిన పునాదిని నిర్మించే విధానాలు, భావనలు, నిర్వచనాలు, హెచ్ ఎల్ ఓ అవలోకనం గురించి అధికారులకు శిక్షణ అందించారు. క్రియేటర్, లేఅవుట్ మ్యాప్ తయారీ ద్వారా హెచ్ ఎల్ బి కార్వింగ్ విధానం గురించి వివరించారు. సి ఎం ఎం ఎస్ ద్వారా శిక్షణ నిర్వహణ, నియామక లేఖలు,ఐడి కార్డుల తయారీ, ఐడి కార్డు జారీ, లాజిస్టిక్స్ , ప్రింటింగ్ నిర్వహణపై అధికారులకు అవగాహన. కల్పించారు.అదేవిధంగా డేటా ఎంట్రీ మాడ్యూల్‌లో చేయవల సినవి, చేయకూడనివి, గ్రామం పట్టణం ఛార్జ్ రిజిస్టర్ల తయారీ,సిఎంఎంఎస్ లో డాష్‌బోర్డ్‌ల వినియోగం వంటి అంశాలపై ట్రైనర్లు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా 2027 జనాభా లెక్కలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అంశాలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించబడుతున్నదని తెలిపారు.ఈ శిక్షణ లో అదనపు కలెక్టర్ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డిఓ వీణ, తహసిల్దార్ లు, ఎంపిడిఓ లు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముందు ధర్నా



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 16 (జనం సాక్షి)**ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించి కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.ఆశా వర్కర్ల కి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన 48 గంటల ధర్నాలో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని వెంటనే వారి సమస్యలను పరిష్కరించి 26వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఆశా వర్కర్ల పాత్ర గణనీయమైనదని కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేస్తామని పని భద్రత కల్పిస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చి మ్యానిఫెస్టోలో పెట్టిన తర్వాత కూడా ప్రభుత్వం ఈ హామీలను మర్చిపోయిందని కావున వెంటనే ఇచ్చిన హామీలపై నిలబడి పరిష్కారం చేయాలని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిర, రాజశ్రీ, నాయకులు మమత, లత, గీత, లావణ్య, భాగ్యలక్ష్మి, అనిత, శశికళ, పద్మ, ప్రమీల.ఎల్లారెడ్డిమంజుల. సుధారాణి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## జనవాసాల్లో పర్మినేంట్ క్రికెట్ కోర్టులను తొలగించండి



**కరీంనగర్ టౌన్ మార్చి 16 ( జనం సాక్షి )**కరీంనగరంలోని 5వ వార్డు రజ్వీచమన్ ప్రాంతలో క్రిక్ ఫిల్డ్ మరియు క్రిక్ ఫిల్డ్ (ప్రిమియం) పేర్లతో ఇండ్ల మధ్య పర్మినేంట్ క్రికెట్ కోర్టులు ఏర్పాటు చేసి జనవాసాల్లో అర్ధరాత్రి, ఉదయం, పగలు అనే తేడా లేకుండా క్రికెట్ ఆడుతుతూ కాలనీవాసులకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో కూడా పెద్ద ఎత్తున యువకులు కేరింతలు చేస్తూ, అరుపులు, కేకలు వేస్తు క్రికెట్ ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రుల్లో క్రికెట్ ఆడటం వల్ల నిద్రలు లేక చుట్టూపక్కల వారికి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇండ్లలోని ముసలి, పిల్లలు, పెద్దవారికి, రోగస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, నిర్వహకులకు ఎన్ని సార్లు చెప్పిన స్పందించడం లేదని వాపోయారు. ప్రజ అభిప్రాయ మేరకు క్రికెట్ కోర్టులను పూర్తిగా తొలగించాల్సిందిగా జిల్లా కలెక్టర్, మున్సిపాలిటీ కమిషనర్ కు ప్రజావాణి లో భాగంగా ఫిర్యాదు చేశారు. తక్షణమే అధికారులు స్పందించి వీటిని తొలగించాలని బాధితులు, కాలనీవాసులు కోరుతున్నారు.

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 16 (జనం సాక్షి)**త్యాగానికి సమర్పణ భావనకు నిదర్శనమే పొట్టి శ్రీరాములు అని,తెలుగు జాతి ఐక్యత కోసం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టి ప్రాణత్యాగం చేయడం తెలుగు జాతి పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్ అన్నారు.పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఐవిఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్యవైశ్య జాతిలో జన్మించి తెలుగుజాతి ప్రజల కోసం ఆత్మ బలిదానం చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తియే పొట్టి శ్రీరాములు ని వారిని పూర్తిగా తీసుకుని ఆర్యవైశ్యులందరూ ఐక్యమత్యంతో సమాజం కోసం ముందుకు వెళ్లాలని అన్నారు. ఆర్థికంగా వైశ్య సమాజం ముందంజలో ఉన్న రాజకీయంగా సమాజంలో వెనుకబడి ఉండడం జరిగిందని ఆ వెనకబాటు పోవాలంటే ఆర్యవైశ్యులు ఐక్యత ఎంతో ముఖ్యమని అన్నారు.వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకన్న, ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్, సుదర్శన్,కోశాధికారి నంగునూరి కాశీనాథం,జిల్లా ఉపాధ్యక్షులు కొత్త బీమ్ రాజ్ మందుల రామచంద్రం,కోవూరీ భూమేష్,పార్శి కృష్ణమూర్తి, సోమిశెట్టి ఆంజనేయులు,ఐవిఎఫ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవ హారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని కమాన్ పూర్ మండలంలోని గ్రామానికి చెందిన చెందిన వైనాల రాజయ్య కి 3 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. రాజయ్య నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 3.00 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# కాంగ్రెస్ 6 గ్యారెంటీలు అన్ గ్యారెంటీగా మారాయి

- కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలతో ప్రజానీకాన్ని మోసం చేసింది
- రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

**కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (జనంసాక్షి) :**
గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి నిలువునా మోసం చేసిందని, కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలు అన్ గ్యారంటీగా మారాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ఘాటుగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం రోజున బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిల్లో ఉందన్నారని తెలిపారు. నాడు అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి నేడు ఇచ్చిన వాగ్దానాలు, హామీల పై దాటవేత ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఒక ఫ్రీ బస్సు ను కల్పించి, మహిళలకు ప్రతి నెల రూ. 2500, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను ఎగ్గొట్టిందన్నారు.' రైతు భరోసా"కు భరోసా లేకుండా పోయిందని, రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. రైతు కూలీల రైతు భరోసా కు మంగళం పాడిందన్నారు. ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలోరూ.15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ.12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందని, 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇంటర్నేషనల్ స్కూల్స్ ల ఏర్పాటు పత్తా లేకుండాపోయిందన్నారు. చేయూత " పథకానికి కాంగ్రెస్ సర్కార్ చేయించిందని, పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు. రూ. 4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇడ్ల స్థలం ఉన్నవారికి 5 లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కిచ్చిందన్నారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందన్నారు. ఆరుగ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని , రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా 6 గారంటీలను సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరూ గ్యారెంటీ ల అమలు చేసేదాకా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విడిచిపెట్టే ప్రసక్తి లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లా నాయకులు చింతం శ్రీనివాస్, బూట్ల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణ్ , పాశం రాఘవరెడ్డి, బోనాల మోహన్, ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు దురిశెట్టి రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎలుక పెల్లి స్వామి, మండల జనరల్ సెక్రెటరీ గొట్టుముక్కల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ సరఫరా

### ఏడీఈ కన్స్ట్రక్షన్ తోట రాజశేఖర్

**ఎడపల్లి, మార్చి 16 ( జనంసాక్షి ) :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ సరఫరాను అందించనున్నట్లు నిజామాబాద్ ఏడిఈ కన్స్ట్రక్షన్ తోట రాజశేఖర్ స్పష్టం చేశారు. సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాది అంగడి బజారులో గల అంగన్వాడి కేంద్రంలో అధికారులు విద్యుత్ మీటర్ ను అమర్చి విద్యుత్ సరఫరాను అందించడం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ ఏడిఈ కన్స్ట్రక్షన్ తోట రాజశేఖర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రంతో పాటు గ్రామాలలో, పట్టణాలలో అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. దాంట్లో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలోని అంగడి బజార్ అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ మీటర్ అమర్చి విద్యుత్ సరఫరాను అందించడం జరిగిందన్నారు. బోధన్ డివిజన్ లోని 129 అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ సరఫరా లేని కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కనెక్షన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. చిన్నారులకు అంగన్వాడీ సెంటర్లో మెరుగైన వాతావరణం కల్పించడానికి విద్యుత్ సౌకర్యంను కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. దీంతో చిన్నారులకు ఉక్కపోతతో ఉపశమనం లభించనుందని, ఉచిత విద్యుత్ కనెక్షన్ ప్రభుత్వ స్వంత భవనాలలో ఉన్న వాటితో పాటు కిరాయి భవనాల్లో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు సైతం ఉచిత విద్యుత్తు మీటర్ కనెక్షన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏడిఈ కన్స్ట్రక్షన్ నిజామాబాద్ తోట రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఎడిఈ ఆపరేషన్ పిల్లమర్రి ప్రభాకర్, ఏఈ కన్స్ట్రక్షన్ ఆర్ సుమిత, ఎడపల్లి ఏఈ ఆపరేషన్ ఎడ్ల కిషోర్ రెడ్డి, అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, లైన్మెన్ పవన్, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు.. బెస్ట్ రన్నర్ షాప్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ..

# కంప్యూటర్స్..సీసీ కెమెరాలు అందజేత..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 36వ డివిజన్ స్థానిక గాంధీనగర్ లోని గాంధీ పార్క్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సోమవారం బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లక్షా 70వేల విలువైన ఐదు కంప్యూటర్లు, నాలుగు సీసీ కెమెరాలను అందజేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ మహంకాళి స్వామి రిబ్బన్ కట్ చేసి సీసీ కెమెరాలను, అనంతరం ప్రీ ప్రైమరీ ప్లే ఏరియాను లాంఛనంగా ప్రారంభించారు. డెస్క్ టాప్ కంప్యూటర్స్ ను ఉపాధ్యాయులకు అందజేసారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సహకారంతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తాను సైతం ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ప్రభుత్వ విద్యాసంస్థలలోనే అభ్యసించానని గుర్తు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక 36వ డివిజన్ కార్పొరేటర్ కల్వల పద్మావతి-రంజిత్, రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం, బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి కోలేటి సతీష్, ఇతర కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు మీర్జా ఫజల్ బేగ్, వడ్లూరి రవి, దాసరి విజయ్ కుమార్, దూళికట్ట సతీష్, జగిత్యాల మాజీ ఎంపీడీవో అల్లెంకి లింగమూర్తి, ప్రముఖ వ్యాపారవేత్త కోలేటి సంపత్, ఉపాధ్యాయులు విజయ శాంతి, సంపత్, స్వరూప్ చంద్, రమేష్, రవి, సంగీత, రమాదేవి, గోదాదేవి తదితరులు పాల్గొన్నారు.



## వంద శాతం పన్ను సాధనకు కార్యదర్శులు కృషి చేయాలి

### సాలూర ఎంపీడీవో శ్రీనివాస్

**బోధన్, మార్చి 16 ( జనంసాక్షి ) :**
సాలూర మండల పరిధిలోని గ్రామ కార్యదర్శులు వంద శాతం పన్ను వసూలుకు కృషి చేయాలని సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు. సోమవారం మండలంలోని హుంసా గ్రామంలో గ్రామపంచాయతీ పన్ను వసూళ్లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వంద శాతం పన్ను వసూళ్లకు ప్రతి ఒక్కరూ విషయాలని అప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసి మండలంలోని గ్రామాలు ఆదర్శంగా నిలవాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. ఆయన వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచ్ మరకల్ శివకుమార్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## మైనార్టీల వెన్నంటే కాంగ్రెస్ ప్రభుత్వం

### మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్



**ఎడపల్లి, మార్చి 16 (జనంసాక్షి )**
కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల వెన్నంటే ఉంటూ వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం తరపున మేడిపల్లి మండల కేంద్రంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండు సంవత్సరాల నుండి రంజాన్ ను పురస్కరించుకొని ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా మండలంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సైతం ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీల అభివృద్ధి కోసం నిరంతర కృషి చేయడంతో పాటు వారి వెన్నంటే ఉంటూ వారిని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధిపరిచే విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మునుముందు సైతం కాంగ్రెస్ పార్టీ మైనారిటీల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎడపల్లి మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, ఎడపల్లి ఉపసర్పంచ్ మచ్కూర్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోల మల్కారెడ్డి, బంజ కామప్ప, రత్నాకర్ రెడ్డి, టిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్, మాణిక్ ఎల్లయ్య యాదవ్, జైతాపూర్ సహకార సంఘం మాజీ చైర్మన్ కరటూరి సత్యనారాయణ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగుల రాజు గౌడ్, బొబ్బిలి శ్రీనివాస్, నవీన్, గోపి, కంచరి శ్రీనివాస్ తో పాటు మైనార్టీ నాయకులు సాదిక్, మస్తాన్, ఇస్మాయిల్ ఖాన్, బండారి హబీబ్, ఎండీ ఏజాజ్, తాహెర్, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.





## సమ్మెకు సై అంటున్న సింగరేణి అధికారులు

### -ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య వినతి పత్రం అందజేత

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 16 (జనంసాక్షి) :**
సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో పనిచేస్తున్న అధికారుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని సింగరేణి అధికారుల సంఘం హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం సింగరేణి అధికారుల బృందం ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సియంఒఎఐ జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు మాట్లాడుతూ సింగరేణి అధికారులు తమ కుటుంబ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి సంస్థ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ఎండలో,చలిలో, దుమ్ములో, కష్టపడి పని చేయడం జరుగుతుందన్నారు. అయినప్పటికీ వారికి రావాల్సిన అనేక ప్రయోజనాలు అమలు కావడంలేదని, కోలిండియా లిమిటెడ్ (సిఐఎల్ ) లో అమలు చేస్తున్న పలు ప్రయోజనాలు సింగరేణి అధికారులకు వర్తింప చేయడం లేదన్నారు. ముఖ్యంగా 2026 జనవరి నుంచి అమలు కావలసిన పే ఆఫ్ గ్రేడేషన్ పై ఇప్పటివరకు ప్రక్రియ ప్రారంభించాలేదన్నారు. కోల్ ఇండియాలో మాదిరిగా సింగరేణిలో కూడా పే అప్ గ్రేడేషన్ అమలు చేయాలని, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంభందించి పీఆర్పీ కోల్ ఇండియాలో 2 సంవత్సరాల ముందే చెల్లించినా, సింగరేణిలో ఇంకా చెల్లించలేదని, కోల్ ఇండియా కంపెనీలో చెల్లించుచున్న అన్ని భత్యాలు సింగరేణి అధికారులకు చెల్లించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు ప్రకటించిన ఇతర భత్యాలు అధికారులకు కూడా అమలు చేయాలని, వివిధ పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు సింగరేణి యజమాన్యాన్ని మంత్రులను, ఎమ్మెల్యేలను కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు సమస్యల పరిష్కారం కోసం గతంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపామని, రిలే నిరాహార దీక్షలు కూడా చేపట్టాలని నోటీసు అందజేశామన్నారు. దీంతో యాజమాన్యం హామీ ఇవ్వడంతో ఆందోళనలు వాయిదా వేసినప్పటికీ ఇప్పటివరకు సమస్యల పరిష్కారం కాలేదని ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు లేదంటే ఈనెల 31 లోపు ఎప్పుడైనా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అద్యక్షులు రాముడు, ఏజియం పర్సనల్ అరవింద్ రావు, ఐఈడి ఏజియం చంద్రశేఖర్, ఈఅండ్ఎం ఏజియం సుజన్ మెహ్రా, ఏరియా కార్యదర్శి సంజీవ్ కుమార్, ప్రాజెక్ట్స్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఏరియా ఇంజనీర్ రాజాజీ, ఎఫ్అండ్ఎ అధికారి రామచంద్ర, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ జే. సునీత, అకౌంట్స్ ఆఫీసర్ హిమవర్ష, ఐటి మేనేజర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.



## కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆర్మూర్,మార్చి 16(జనంసాక్షి):**
మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని,కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగ పరుచుకోవాలని గ్రామ సర్పంచ్ అప్పల గణేష్ అన్నారు.ఆర్మూర్ మండలంలోని గోవిందపేట గ్రామంలో మహిళా సంఘ భవనంలో ఆలిప్ సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమ శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. మహిళలు ఆర్థిక స్వావలంబన పొందాలన్నారు.వివిధ రంగాల్లో రాణిస్తూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని అన్నారు.తమ కుటుంబంలో తమ కాళ్ళపై తాము నిలబడి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు.15 రోజుల కొట్టు శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగపర్చుకోవాలన్నారు.బ్యూటిషన్, ఎంబ్రాయిడరీ, మగ్గం వంటి వాటిల్లో ప్రభుత్వం మహిళలకు ప్రోత్సకాన్ని అందిస్తుందన్నారు.శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ద్వారా బ్యాంకు రుణాలు పొంది ఆర్థికంగా ఎదిగేందుకు దోహద పడుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ఫీల్డ్ మేనేజర్ భారత్,ఉప సర్పంచ్ దార్ల సురేష్,వార్డ్ మెంబెర్ పుష్ప,ఐకెపి ఎపిఎం భూమేశ్వర్ గౌడ్, ట్రైనిలు ముత్తేన్న,సంతోషి,సీసీ,సీఎలు మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్ రూరల్ తహసీల్దార్‌కు అభినందనల వెల్లువ



**కరీంనగర్ టౌన్ మార్చ్ 16 ( జనంసాక్షి )**
కరీంనగర్ రూరల్ తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గందె లక్ష్మీనరసింహారావు గారిని టీఎన్జీవో మరియు టీజీవో సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.తహసీల్దార్ గందె లక్ష్మీనరసింహారావు కూడా మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలు మరియు నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను సహానుభూతితో విని త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగెం లక్ష్మణరావు టీజీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ కార్యదర్శి డాక్టర్ అరవింద్ రెడ్డి నాయకులు సుధాకర్ నమర్ సేన్ ముప్పిడి కిరణ్ కుమార్ గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మిందర్ సింగ్ రాజేష్ భరద్వాజ్ రాజు నాయక్ రమేష్ గౌడ్ ఏవి రాజేశ్వరరావు రాజమహేందర్ గోపాల్ రెడ్డి వాస్తవిక్ గౌడ్ నారాయణ మరియు టీఎన్జీవో మరియు టీజీవో సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కొత్తపల్లి గ్రామంలో నూతన పాలకవర్గం సమావేశం..

**గంభీరావుపేట మార్చి 16 (జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని సమస్యల గురించి ఉపసర్పంచ్ సభ్యులతో సమావేశం నిర్వహించుకున్నారు ఇట్టి సమావేశంలో అత్యవసరానికి ట్యాంకర్ తో నీటి వసతిని కేవలం 500 రూపాయలు తో ట్యాంకర్ నీళ్లను గ్రామపంచాయతీ నుండి ఇవ్వడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ బాలరాజు గౌడ్ అన్నారు రానున్న నేటి సమస్యలను ప్రజలను ఇబ్బంది కాకుండా నెరవేరుస్తామన్నారు ఏదైనా సమస్యలు ఉన్నచో ఒక్కొక్క సమస్యలను తీర్చుకుంటూ వెళ్దాం అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తో పాటు గ్రామ వార్ సభ్యులు పాల్గొన్నారు

## కుటుంబ సభ్యులతో రిటైర్డ్ డీజీపీ వెంకటేశ్వరరావు



**ముస్తాబాద్ మార్చి 16( జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ఎరవేల్లి బింరావు గృహంలో ప్రముఖుల మర్యాదపూర్వక భేటీ. పోతుగల్ గ్రామంలో సోమవారం ఎరవేల్లి బింరావు గృహంలో పలువురు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డీజీపీ వెంకటేశ్వర్ రావు గారి కుటుంబ సభ్యులు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెల్లెలు వినోద , డాక్టర్ ఎరవేల్లి చంద్రశేఖర్ రావు, అనురాధ, కుటుంబ సభ్యులు, రాంమోహన్ రావు , వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్ రావు , పాల్గొన్నారు.

## కాన్ఫ్లుయెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 16 (జనంసాక్షి)**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కాన్ఫ్లుయెన్స్ -2026 అనే కార్యక్రమం లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముప్పై సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల లకు చెందిన విద్యార్థినులు సుమారుగా పదిహేను వందలమంది పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా వివిధ రకాల సాంస్కృతిక , క్రీడా పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు. కామారెడ్డి కళాశాల కు చెందిన విద్యార్థులు చక్కని నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులు దివిజ, శ్రావ్య, సంధ్య, శ్రావణి,మిత్ర, స్రవంతి ల బృందం మొదటి బహుమతి అందుకున్నారు. అలాగే సైన్స్ ఎక్స్పరిమెంట్ లో భాగంగా సైన్స్ బిహైన్డ్ పేస్ మేకర్ అనే అంశం పై చక్కని వివరణ ఇచ్చి, లైవ్ మోడల్ ను తయారు చేసిన నాగలక్ష్మి, రాజభవాని అనే విద్యార్థులకు మొదటి బహుమతి వచ్చింది. అలాగే పద్యారాగ అంత్యాక్షరీ అనే పోటీలో అరుణ కి రెండవ బహుమతి, థింక్ ఐ. టి. అనే పోటీలో దివ్య కి మూడవ బహుమతి, డిస్కస్ త్రో పోటీ లో వైష్ణవి కి మూడవ బహుమతి వచ్చాయి.అలాగే ఫ్యాకల్టీ కి నిర్వహించిన రన్నింగ్, రేస్ వాకింగ్ పోటీల్లో కామర్స్ లెక్చరర్ నవనీత కు ద్వితీయ బహుమతులు వచ్చాయి.ఈ రకంగా మంచి బహుమతులు సాధించడంలో ప్రోత్సాహన్ని అందించిన అధ్యాపకులను, బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

# పశు వైద్య సిబ్బంది కొరత

**-నెలలు గడిచిన పశువైద్యాధికారి జాడే లేదు**
**-మిగతా పశువైద్యశాల సిబ్బందితో నెట్టుకొస్తున్న వైనం**



**శంకరపట్నం మార్చి16 (జనంసాక్షి):**
పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు, పల్లెలంటేనే పాడి పంటలు పాడి పశువులు అలాంటి పల్లెల్లో పశు వైద్యాధికారులు వైద్యసిబ్బంది లేక పాడి రైతులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనం...కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలోని పశు వైద్యశాలలో సిబ్బంది లేక పాడి పశువుల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఐదు నెలల క్రితం ఇక్కడ పనిచేసిన డాక్టర్ శ్రావణ్ కుమార్ బదిలీ అవ్వగా ఇంతవరకు డాక్టర్ను నియమించలేదు. డాక్టర్ తో పాటు వైద్య సహాయకుడు, కాంపౌండరు సైతం లేకపోవడంతో ఇక్కడ వైద్యానికి వచ్చిన పశువులను వేరే ఆసుపత్రులకు పాడి రైతులు తరలించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అత్యవసర సమయాల్లో పాడి రైతులు ప్రైవేటు వైద్యులను సంప్రదిస్తున్నారు. కొన్నిసార్లు పాడిపశువులు అనారోగ్యం బారిన పడితే వాటిని కేశవపట్నం నుండి మొలంగూర్, మెట్పల్లిలోని పశు వైద్యశాలకు తరలించడం చుట్టుపక్కల గ్రామాలా రైతులకు ఎంతగానో ఇబ్బందిగా మారుతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా కేశవపట్నం పశు వైద్యశాలలో డాక్టర్ ను, సిబ్బందిని ఏర్పాటు చేసి పాడి పశువులకుతోపాటు గొర్రెలు మేకలకు వైద్య సదుపాయం అందేలా చర్యలు తీసుకొని పాడి రైతుల సమస్యలు తీర్చాలని కోరుతున్నారు.

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో కేజీబీవీ, యు ఆర్ ఎస్,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై నిరసన

**జగిత్యాల బ్యూరో మార్చి 16 (జనంసాక్షి )** యుటిఎఫ్ ఆధ్వర్యంలో కేజీబీవీ యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై మూడు దశల నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవేల శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో 18 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామిని వెంటనే నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఎస్ఎస్ఏ ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం 29 రోజులు నిరవధిక సమ్మె చేసిన వారి సమస్యలు పరిష్కారం కాలేదు. నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం



సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అదే విధంగా 29 రోజుల వేతనాన్ని కూడా మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు ఎలాంటి హామీ నెరవేరలేదు.. కేజీబీవీ, యు ఆర్ ఎస్ లో పనిచేస్తున్న ఎస్ఓలను ప్రిన్సిపల్ గాగుర్తించాలని,పి జి సి ఆర్ టి లను జేయల్ గా,సీఆర్టీలను స్కూల్ అసిస్టెంట్ గా గుర్తించి వారికి పేస్కేల్ నిర్ధారించాలని, హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, పిఆర్ సి కమిటీ నివేదిక సూచనలకు అనుగుణంగా ప్రతీ సంవత్సరం వెయ్యి రూపాయలు ఇంక్రిమెంట్ మంజూరు చేయాలన్నారు,అదేవిధంగా సమగ్ర శిక్షలో భాగంగా పనిచేస్తున్న ఉద్యోగులను అందర్నీ రెగ్యులర్ ఉద్యోగులుగా, ఉపాధ్యాయులుగా గుర్తించి బేసిక్స్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని మరికొన్ని డిమాండ్స్ చేయడం జరిగింది.ఈ నెల 20 చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు..కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ , అధ్యక్షులు నారాయణ,ఫారూక్ , రవి, రవీందర్ శ్యామ్ సుందర్, సురేష్,రమేష్, శ్రీశైలం,కృష్ణ, హన్మంత్,ప్రతాప్ చారి, గణేష్, విజయ్,శివ తదితరులు పాల్గొన్నారు..



ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన కార్మికులు

**ముస్తాబాద్ మార్చి 16 (జనం సాక్షి)** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.... ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన గ్రామపంచాయతీ కార్మికులు.. మండల కేంద్రంలోని వివిధ గ్రామాల గ్రామపంచాయతీల కార్మికుల జీతాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలంటూ ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో లచ్చాలుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో గ్రామపంచాయతీ కార్మికులు బ్రతుకు పోరాటం చేస్తుంటే ప్రభుత్వం మాత్రం వారికి ఇచ్చే జీతాలను నాలుగు ఐదు నెలలు అయినా ఇవ్వకపోతే కుటుంబ పోషణ ఎలా జరిగేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లో పూర్తిగా విఫలమైందన్నారు. నెల నెల జీతాలు ఇచ్చి గ్రామపంచాయతీ కార్మికులను ఆదుకోవాలని అన్నారు. వారి సమస్యల పట్ల ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ అధికారులకు ఏ విధంగా వేతనాలు బ్యాంకు అకౌంట్లో పడుతున్నాయో కార్మికుల వేతనాలు కూడా వేతనాలు బ్యాంకులో పడేలా అధికారులు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాబు, కార్మికులు లక్ష్మణ్, పోచ రాములు, బాల ఎల్లం, బిక్షపతి, శ్రీనివాస్ తో పాటు వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

### సమస్యలు ఆలకించి..బాధితులకు భరోసా నింపి.. సత్వర పరిష్కారానికి కలెక్టర్ ఆదేశం

**కరీంనగర్ బ్యూరో,మార్చి 16 (జనంసాక్షి) :** సమస్యల పరిష్కారం కోసం ఎంతో దూరం నుంచి ప్రజావాణికి వచ్చి విన్నవించే బాధితులకు అధికారులు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి టాప్ ప్రయారిటీ ఇవ్వాలని సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ వినతి పత్రాలను స్వీకరించారు. బాధితులు చెప్పిన సమస్యలను ఆలకించారు. వెంటనే పరిష్కారం అయ్యే దరఖాస్తుల పై సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమయం తీసుకునే దరఖాస్తులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. దరఖాస్తులను ఓపిగ్గా పరిశీలిస్తూ సమస్యలు ఆలకిస్తూ బాధితుల్లో జిల్లా కలెక్టర్ భరోసా నింపారు. వృద్ధులు దివ్యాంగుల వద్దకే కలెక్టర్ స్వయంగా వెళ్లి దరఖాస్తులను స్వీకరించారు. వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 290 దరఖాస్తులు వచ్చాయి. ఇటీవల బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని సరికొత్తగా నిర్వహిస్తున్నారు. ప్రజావాణి దరఖాస్తులపై అధికారులకు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, కరీంనగర్ ఆర్డీఓ కె. మహేశ్వర్, హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





**సరికొత్తగా ప్రజావాణి కార్యక్రమం**

నగరపాలక సంస్థ ప్రజావాణీ ప్రాధాన్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. సోమవారం రోజు కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మేయర్, కమిషనర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. విభాగాల వారిగా మొత్తం 24 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఇంజనీరింగ్ విభాగంకు సంబంధించి 3, టౌన్ ప్లానింగ్ 12, ఇందిరమ్మ 1, సానిటేషన్ 2, రెవెన్యూ 6 చొప్పున మొత్తం 24 దరఖాస్తులు రావడం జరిగింది. దరఖాస్తుల పరిష్కారం సంబంధించి సెక్షన్ల వారిగా అధికారులకు మేయర్, కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణీ లో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులను పెండింగ్ లేకుండా చేసి ప్రజలకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణీ లో సెక్షన్ల వారిగా అధికారులు పాల్గొన్నారు.

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే చంద్రశేఖర్ సహా అంగన్వాడీ కార్యకర్తల

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

### సిఐటియు జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 16 (జనంసాక్షి)** అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిస్తే అర్ధరాత్రి నుండి సిఐటియు జిల్లా అధ్యక్షులు కే చంద్రశేఖర్ అంగన్వాడీ



కార్యకర్తలను జిల్లా వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయమంటే అరెస్టులు చేసి కేసులు పెట్టి ఉద్యమాలను అణిచివేయాలని చూస్తుందని అది సరైన పద్ధతి కాదని, ఎంత అణిచివేస్తే ఉద్యమమంతా లేస్తుందని అన్నారు. అదేవిధంగా ముందస్తు అరెస్టుల పేరిట పోలీస్ స్టేషన్లో పెట్టి సిఐటియు కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళలు అని కూడా చూడకుండా అర్ధరాత్రి సమయంలో లేడీ కానిస్టేబుల్ లేకుండా ఇండ్లలోకి చొరబడి అరెస్టులు చేస్తున్నారని అన్నారు. వెంటనే కార్మికులపై నిర్బంధ కాండ ఆపాలని లేకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాజనర్సు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## కంకర వేశారు రోడ్డు మార్చారు

**గంభీరావుపేట మార్చి 16 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో ని మల్లారెడ్డిపేట గంభీరావుపేట ప్రధాన రహదారి గుంతలను పూడ్చడానికి కంకర వేశారు. కానీ నెలలు గడుస్తున్న రోడ్డు మరమ్మతులు మాత్రం అధికారులు వేయటం లేదు దీనివల్ల రాత్రి వేళల బండ్ల పైన వచ్చేవారు చాలామందికి యాక్సిడెంట్లు అవుతున్నారు.ఆర్ అండ్ బి వర్కర్లు దీన్ని వెంటనే ప్యాచ్ వర్క్ ను పూర్తి చేయాలని. బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడు పత్యం ఆంజనేయులు డిమాండ్ చేశారు



## బిల్లులు పెండింగ్ ఉండకుండా చూడాలి: జీఎంలు

**రామగిరి మార్చి 16 (జనంసాక్షి):** 2025-26 ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్దిరోజులు మాత్రమే ఉన్నాయని అకౌంటింగ్ పరంగా పెండింగ్ ఉన్న బిల్లు లను త్వరితగతిన పూర్తిచేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల



ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు.సోమవారం జిఎం కార్యాలయం నందు నిర్వహించిన సమీక్ష సమావేశానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.డిజిఎం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ సి.జె.సురేఖ అకౌంట్స్ పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలను, పెండింగ్ లో ఉన్న బిల్లులు, చేయవలసిన పనులను వివిధ గనుల, విభాగాల అధిపతులకు , అధికారులకు, ఉద్యోగులకు వివరించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగియడానికి కొద్దిరోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని అకౌంట్స్, రికవరీలు, మొదలగునవి సరిచూసుకొని పెండింగ్ లేకుండా పూర్తిచేయాలని, వివిధ గనుల, విభాగాల నుండి పంపించవలసిన బిల్లులను, సమాచారాన్ని త్వరగా పంపించాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు కాశీవిశ్వేశ్వర రావు, రాజేంద్ర కుమార్, జనార్దన్ రెడ్డి, సుదర్శనం, ఐలయ్య , షబ్బీరుద్దీన్, ఉదయ్ భాస్కర్, చంద్ర శేఖర్, పాపయ్య తో పాటు ఇతర వివిధ గనుల, విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్: కామారెడ్డిలో 77 మందికి కోర్టు శిక్ష

❍మద్యం తాగి దొరికితే.. శిక్ష తప్పదు! ❍ సేఫ్ డ్రైవింగ్ - హ్యాపీ లైఫ్: ఎస్పీ రాజేష్ చంద్ర పిలుపు

❍మీ భద్రతే మా లక్ష్యం.. మద్యం మత్తులో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

❍రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు :జిల్లా ఎస్పీ

కామారెడ్డిజిల్లా (జనంసాక్షి): కామారెడ్డిజిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగంనిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహిస్తోందని. ఈ తనిఖీల్లో భాగంగాజిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 77 మందిని సోమవారం కోర్టులో హాజరుపరచగా, వారికి కోర్టుజరిమానాలు మరియు జైలు శిక్షలు విధించింది. ఈ కేసుల్లో మొత్తం రూ. 95,500జరిమానా విధించగా, 07 మందికి కోర్టు ఒక రోజు జైలు శిక్ష విధించడంజరిగిందని,మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలనుఅరికట్టడం మరియు ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా పోలీస్ శాఖ ఈ చర్యలుచేపడుతోందని ఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్టవిరుద్ధమే కాకుండా తోటి ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలో పెట్టడమేనని హెచ్చరించారు. క్షణికానందం కోసం మద్యంమత్తులో వాహనాలు నడిపి నిండు జీవితాలను రోడ్డు ప్రమాదాల పాలు చేయవద్దనివాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం అనే పొరపాటు వల్ల ఎన్నోకుటుంబాలు తమ పెద్ద దిక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఎస్పి అన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతా యుతంగా వాహనాలు నడిపి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని, బాధ్యతా యుతమైన ప్రయాణమే మీ కుటుంబ



భవిష్యత్తుకు అసలైన భరోసాఅని పేర్కొన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.



## తాసిల్దార్ కార్యాలయం ముందు పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

ముస్తాబాద్ మార్చి 16 (జనంసాక్షి) ముస్తాబాద్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్న ప్రజలు పార్కింగ్ స్థలం లేక. కనీసం కార్యాలయం ముందు నిలబడాలన్న ఖాళీ ప్లేస్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు నూతన భవనం పూర్తయి నెలలు గడుస్తున్న ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మండల ప్రజలు ప్రభుత్వ అధికారులు వెంటనే నూతన భవనానికి తాసిల్దార్ కార్యాలయాన్ని తరలించాలని మండల ప్రజలు అంటున్నారు.



## 48 గంటల ధర్నా చేపట్టిన ఆశ వర్కర్లు

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి

కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (జనంసాక్షి) : సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లు ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఫిక్స్ వేతనం రూ.18000 నిర్ణయం తీసుకోవాలని, ఇతర సమస్యల పరిష్కారం కోసం సరిపడా నిధులు కేటాయించాలని 48 గంటల నిరవధిక ధర్నా కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ... మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ముఖ్యమంత్రి, మంత్రులు డంక భజన కొడుతున్నారు. ఆచరణలో మాత్రం మహిళలను రోడ్డమీద 48 గంటలపాటు ధర్నా, అర్ధరాత్రి పూట సైతం తెంట్లకింద పడుకొని నిరసన చేసే పరిస్థితికి తీసుకువచ్చిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదన్నారు. మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం నెల, నెలకు జీతం ఇవ్వకుండా ధర్నా కార్యక్రమాలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని, రాత్రి పగలనకా తేడా లేకుండా నిరసన పిలుపు ఇస్తే ఆశా వర్కర్లను తమ కుటుంబ సభ్యులను నిర్బంధించి అరెస్టులు చేస్తున్నారని, కనీసం ధర్నాలు చేయకుండా, అడగకుండా నియంత పాలన చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి వల్ల ఆశా కార్యకర్తలు 48 గంటల ధర్నాకు సిద్ధం అయ్యారని, ప్రస్తుత రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయం చేసి సరిపడ నిధులు ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీలత మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి తమ మేనిఫెస్టో ఆశ వర్కర్స్ లకు ఫిక్స్ వేతనం రూ.18000 చెల్లిస్తామని ఓట్లు వేయించుకొని చాలా మోసం చేస్తున్నదని, గత సమ్మె సమయంలో ఆశాలకు రూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50వేలు మట్టి ఖర్చులు, ప్రమోషన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రసూతి సెలవులు, ఆదివారం, పండగ సెలవులు నిర్ణయిస్తూ వెంటనే జీ.ఓ లను జారీ చేయాలన్నారు. ఎ.ఎన్.సి., పి.ఎన్.సి టార్గెట్స్ ను రద్దు చేస్తూ, వెంటనే జీ.ఓ.లను జారీ చేయాలని, ఆశాలకు పెండింగ్ పారితోషికాలు, పి.ఆర్.సి ఏరియర్స్, లేప్రసి సర్వే, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ తదితర పెండింగ్ డబ్బులు తక్షణమే చెల్లించాలని, ఆశాలతో ఎన్.సి.డి ఆన్లైన్ పని చేయించకూడదన్నారు. స్పుటం డబ్బాలు మోయించకూడదు, ఫిబ్రవరి నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలి, భవిష్యత్తులో పారితోషికాలు సకాలంలో చెల్లించాలని ఈ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు యు. శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాల్వ సారిక, జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, రజిత, సరిత, లత, జిల్లా సహాయ కార్యదర్శులు సుమలత, శ్యామల, సరోజన, లావణ్య, సుమ తదితర 300 మంది ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్..!

❍ పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్
❍ కడసారి చూపు నుంచి కర్మకాండ వరకు ముక్తిఆశ్రమ్‌లోనే
❍ బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ

మంథని, ( జనంసాక్షి) : అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు



అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని పట్టణానికి చెందిన బండారి రాజబాపు ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో అందే రాజబాపు గారి భార్య రమాదేవి మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. ఆదివారం జనార్ధన్ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మిలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడదనే ఆలోచనతో ముక్తి ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

## కరీంనగర్ టిజిఎన్పిడీసీఎల్ ఎస్ఈ గా ఆర్ రవీందర్

కరీంనగర్ క్రైమ్ మార్చి 16 ( జనం సాక్షి ) కరీంనగర్ టిజిఎన్పిడిసిఎల్ ఎస్ఈ గా ఆర్ రవీందర్ నియమితులయ్యారు. జనవరి 31న ఎస్ఈ మేక రమేష్ బాబు ఉద్యోగ విరమణ పొందిన తర్వాత పెద్దపెల్లి జిల్లా ఎస్ఈ గా పనిచేస్తున్న వడ్లకొండ



గంగాధర్ ఇన్చార్జి బాధ్యతలు నిర్వహించారు. కామారెడ్డి లో ఎస్ ఈ గా పని చేస్తున్న ఆర్ రవీందర్ ను కరీంనగర్ కు బదిలీ చేస్తూ టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి గారు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆదేశాల ప్రకారం ఆర్ రవీందర్ గారు తేదీ :16.03.2026 సోమవారం మధ్యాహ్నం కరీంనగర్ ఎస్ఈ గా బాధ్యతలు స్వీకరించారు.

## ప్రజలకిచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

### బిజెపి మండల అధ్యక్షులు సాయి రెడ్డి

పిట్లం మార్చి 16(జనం సాక్షి) పిట్లం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు పిట్లం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం వెంటనే ఇచ్చినటువంటి హామీలు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి , వితంతు పింఛన్లు, వృద్ధాప్య పింఛన్లు, రైతులకు రైతు భరోసా రుణమాఫీ, మహిళలకు 2500, కల్యాణ లక్ష్మి, తులం బంగారం, నిరుద్యోగులకు జాబు క్యాలెండర్ వీటన్నిటిని వెంటనే అమలు చేయాలని పిట్లం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు రాజు, దేవేందర్, కామారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు అశోక్ రాజ్, ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి సాయిగొండ, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, గోపాల్ లకావత్, అంజయ్య, వడగమ గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ ,రామ్ దాస్, హన్మండ్లు , శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలు పెద్ద బోగస్.. మోసం..!?

## రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం: బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నీకేష్



**గన్నేరువరం, మార్చి 16 (జనంసాక్షి):** గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిందని , కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలు పెద్ద బోగస్ అని బిజెపి గన్నేరువరం మండల అధ్యక్షులు తిప్పర్తి నీకేష్ ఘాటుగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం బిజెపి గన్నేరువరం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నీకేష్ మాట్లాడుతూ రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఒక ఫ్రీ బస్సు ను కల్పించి మహిళలకు ప్రతి నెల రూ. 2500 , రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను ఎగ్గొట్టిందన్నారు' రైతు భరోసా"కు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. రైతు కూలీల రైతు భరోసా కు మంగళం పాడిందన్నారు. ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో రూ. 15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ. 12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇంటర్నేషనల్ స్కూల్స్ ల ఏర్పాటు పత్తా లేకుండా పోయిందన్నారు. చేయూత " పథకానికి కాంగ్రెస్ సర్కార్ చేయించిందని, పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు. రూ. 4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలం ఉన్నవారికి 5 లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కిచ్చిందన్నారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందని ఆయన మండిపడ్డారు. ఆరుగ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గారంటీలను అమలు చేసేదాకా ప్రజలందరికీ బిజెపి అండగా నిలుస్తుందన్నారు. ప్రజల పక్షాన ఎలాంటి పోరాటానికైనాబిజెపి ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని , ఆరూ గ్యారెంటీ ల అమలు విషయంలో వెనకడుగు వేసే పరిస్థితి లేదని, కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచైనా గ్యారంటీలను సాధించేవరకు విశ్రమించమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, ఏలేటి చంద్రారెడ్డి, విలాసాగరం రామచంద్రం, మచ్చ బాలరాజు, బండి తిరుపతి, మచ్చ మురళీకృష్ణ, అటికం రామచంద్రం, గాలి పెల్లి శంకర్, దొగ్గలి జగన్, కాంతల రాజిరెడ్డి, గొట్టే రవి, చుక్కల లక్ష్మయ్య, బూట్ల సంపత్, మద్దూరి మహేందర్, చుక్కల స్వామి, కూన ప్రశాంత్, దానవేణు ప్రశాంత్, ఏలేటి సత్యంరెడ్డి, కాట్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ళ శ్రీను బాబు పరామర్శలు



మంథని, ( జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని పోతారం గ్రామానికి చెందిన ఏడ్ల శ్రీనివాస్ తల్లి ఏడ్ల వెంకటమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మంథని పట్టణములో తాటికొండ కిష్టాస్వామి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో శ్రీను బాబు పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

# బ్రోకర్ సంఘాలుగా మారిన ఏఐటియుసి.. ఐఎన్టి యుసి..

**◆ సింగరేణిలో ఖాళీగా 500 క్లర్క్ పోస్టులు.. ◆300 ఓవర్ మ్యాన్ పోస్టులు.. ◆ గుర్తింపు సంఘంతో భేరం కుదురకనే భర్తీ చేయడం లేదు.. ◆ ప్రతి నెల రూ.10 లక్షలు సింగరేణి యాజమాన్యం నుంచి వసూల్..**




**గోదావరిఖని, జనం సాక్షి :** సింగరేణిలో బ్రోకర్ సంఘాలుగా ఏఐటీయూసీ.. ఐ ఎన్టియుసి మారాయని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి ఎండి రియాజ్ హమ్మద్ తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో 5 00 క్లర్క్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయడంలో సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘానికి బేరం కుదరలేదని రియాజ్ పేర్కొన్నారు. అదేవిధంగా మరో 300 ఓవర్ మ్యాన్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయని వాటిని కూడా భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ.వన్ జీఎం నుంచి గుర్తింపు సంఘానికి ప్రతినెల 10 లక్షల రూపాయలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ట్రాన్స్ఫర్లు, డిప్యూటేషన్లు, సింగరేణి క్వార్టర్స్ అలాట్మెంట్స్ తదితర వాటి మీద యాజమాన్యం ఏఐటియుసికి సహకరిస్తుందని రియాజ్ అహ్మద్ తెలిపారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కార్మికుల పట్ల చేస్తున్న అన్యాయాన్ని సహించలేక రాజీనామా చేసిన బ్రాంచ్ సెక్రటరీ ఆరేళ్లి పోషం, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి నాగేందర్ హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో హెచ్ఎంఎస్ లో చేరాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని పత్రిక ముఖంగా ఆర్ జీ-1 ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆరేళ్లి పోషం, వర్క్ షాప్ పిట్ కార్యదర్శిగా నాగేందర్ ను పరిచయం చేశారు. గుర్తింపు సంఘం కాలపరిమితి ఎప్పుడో ముగిసిందన్నారు. అయినా కూడా యాజమాన్యం వారికి వత్తాసు పలుకుతుందన్నారు. అన్ని సంఘాలను సమానంగా చూడాలనీ, వారు చెప్పినట్లుగా చేయడం మానుకోవాలనీ. రెఫరల్ పై హాస్పిటల్ కి వెళ్ళిన కార్మికులను కంపెనీ పూర్తి డబ్బులు చెల్లించడం లేదన్నారు. మీరు కడితేనే డిశ్చార్జ్ చేస్తామని ఇబ్బంది పెడుతున్నారన్నారు. గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం వైఫల్యం వల్ల మెడికల్ బోర్డు ఆగిపోయిందన్నారు. వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఉన్న సంఘాలు పూర్తి గా వైఫల్యం చెందాయనీ, కార్మికుల పక్షాన కొట్లాడేందుకు హెచ్ఎంఎస్ సిద్ధంగా ఉందన్నారు. విలేకరుల సమావేశంలో రియాజ్ అహ్మద్, జనరల్ సెక్రటరీ ఖయ్యూం డిప్యూటీ జనరల్ సెక్రటరీ, ఆరేళ్లి పోషం, వైస్ ప్రెసిడెంట్ , గాలి కిరణ్ కుమార్, ఛీఫ్ వైస్ ప్రెసిడెంట్ , పల్లె క్రాంతి కుమార్, బ్రాంచ్ సెక్రటరీ, దెబ్బెట సతీష్, జాయింట్ సెక్రటరీ, దుర్గం శ్రీనివాస్, కోశాధికారి, రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ,నాగేందర్, పిట్ కార్యదర్శి, ఏరియా వర్క్ షాప్,శ్రీధర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ, జీడికే-2, సార్ల తిరుపతి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ పాల్గొన్నారు.



# ప్రజావాణిలో 114 దరఖాస్తులు

## అదనపు కలెక్టర్ మధుమోహన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 16(జనంసాక్షి)** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని 25వ నంబర్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో లోకల్ బాడీ అదనపు కలెక్టర్ మధు మోహన్ పాల్గొని దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన దరఖాస్తుదారుల నుండి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ప్రజల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పట ికప్పుడు పరి శీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సంద ర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 114 వచ్చాయని, అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సీఈఓ చందర్, ఏవో, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని

## టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

**ఫీజు బకాయలు రాకపోతే చాక్ డౌన్ చేస్తాం**

**టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాలు**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 16 (జనంసాక్షి)** తెలంగాణ లెక్చరర్ల ఫోరం టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండింగ్లో ఉండడం వలన వివిధ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు వేతనాలు సరిగా పొందక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేసి అధ్యాపకులకు,విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని, ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న గతంలో చెప్పినట్లుగా పెండింగ్ బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు,ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే రాబోయే రోజుల్లో అధ్యాప కులు అందరం కలిసి చాక్ డౌన్ నిర్వహిస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్,బాల్ రెడ్డి, ప్రభాకర్, మురళి,నరేష్ కుమార్,మోహన్,భాస్కర్, మహిపాల్, సయ్యద్, శ్రీనివాస్, అఖిల్,సతీష్ కుమార్,రాజేష్ అంజయ్య, నర్సింలు, దేవరాజ్ అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

### అపర భద్రాద్రి హుండీ ఆదాయం 3,85,202 రూపాయలు



**ఇల్లందకుంట, మార్చి 16 (జనంసాక్షి) :** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం ఆరు నెలల హుండీ లెక్కింపు సోమవారం నిర్వహించారు. సీతారామచంద్రస్వామి హుండీ ఆదాయం 3,85 202 వచ్చినట్లు ఆలయ చైర్మన్ రామారావు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు సత్యనారాయణ, కార్యనిర్వహణ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్, కిరణ్ ,చిరంజీవి రామ్ రెడ్డి, నగేష్ ,గోపాల్ రెడ్డి కిషన్ రెడ్డి ,మధుకర్ రెడ్డి, రాజేందర్ ,నారాయణరెడ్డి తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాంపల్లి గ్రామంలో సైబర్ మోసాలు,రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

### ◆చట్టాలను పాటిస్తే, నేరాలను సమర్ధవంతంగా తగ్గించవచ్చు ◆ పెద్దపల్లి సిఐ కే ప్రవీణ్ కుమార్

పెద్దపల్లి,మార్చి 16(జనంసాక్షి) :

గ్రామీణ ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి నేరాలను నివారించేందుకు పెద్దపల్లి రూరల్ ఎస్ఐ బి మల్లేశ్ ఆధ్వర్యంలో మంగళవారం రాంపల్లి గ్రామంలో సైబర్ మోసాలు,రోడ్డు భద్రత మరియు రాష్ ఒ నెగ్లిజెంట్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి సీఐ కె ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలు పోలీసులతో సహకరిస్తూ చట్టాలను పాటిస్తే నేరాలను సమర్ధ వంతంగా తగ్గించవచ్చని తెలిపారు. గ్రామస్థులకు సైబర్ నేరాల నుండి ఎలా జాగ్రత్తపడాలి, అనుమానాస్పద ఫోన్ కాల్స్,ఓటీపీలు, లింకులు ఇతరులతో పంచుకోకూడదని వివరించారు.అదే విధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటిం చడం,హెల్మెట్ వినియోగం,అతివేగం మరియు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.గ్రామంలో మద్యపానం నిషేధం అమలు చేయాలని,బెల్ట్ షాపులు నిర్వహించకూడదని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.గ్రామ అభివృద్ధి మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని పోలీసులు అభినందించారు.రాంపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామాలు కూడా మద్యపాన నిషేధం అమలు చేయడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సీఐ కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రూరల్ ఎస్ఐ బి మల్లేశ్ సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీడీఓ, పీహెచ్‌సీ డాక్టర్, పోలీస్ సిబ్బంది మరియు సుమారు 200 మంది గ్రామస్థులు పాల్గొన్నారు.








## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బిజెపి అర్ధనగ్న ప్రదర్శన, ధర్నా

ఎల్లారెడ్డిపేట, మార్చి 16, (జనంసాక్షి) :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని ఇప్పటివరకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోవడంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం మండల బిజెపి అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన, ధర్నా చేపట్టి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. పాత బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలను చేశారు. సిఐ వెంకటేష్, ఎస్ఐ రాహుల్ రెడ్డి తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని ధర్నా కార్యక్రమాన్ని విరమింపచేశారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానాలు ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆరోపించారు. రైతుబంధు, సన్న వడ్లకు బోనస్, మహిళలకు 2500, వృద్ధాప్య పెన్షన్ల పెంపు వంటి పథకాలు అమలు కాలేదని అన్నారు. వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం

పెద్దపల్లి,మార్చి 16(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల అధ్యాపకులు గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయక పోవడం వల్ల బోధన మరియు బోధ నేతర సిబ్బంది అనేక అవస్థలు పడుతున్నామని మేము పీజీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు లేక ప్రైవేటు ఉపాధ్యాయులుగా వివిధ డిగ్రీ కళాశాలలో పనిచేస్తూ కుటుంబాలను పోషిస్తున్నామని గత నాలుగు సంవత్సరాలుగా కళాశాల యాజమాన్యాలకు సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల మాకు సరైన సమయంలో జీతాలు రాక అనేక అవస్థలు పడుతున్నామని సకాలంలో మా పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించని దుస్థితిలో ఉన్నామని ఇది ఇలాగే కొనసాగితే బోధన ఉద్యోగులు అందరూ ఈ ఉద్యోగాల నుండి వెళ్లిపోవలసి వస్తుందని మా కుటుంబాలు రోడ్డున పడతాయని కావున ఈ ప్రజా ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని యాజమాన్యాలకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించి ఉద్యోగులందరినీ కాపాడవలసిందిగా కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో సోమవారం బండి ప్రకాష్ కి గాయత్రి కళాశాల అధ్యాపక బృందం వినతిపత్రం అందజేశారు.





## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### - పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య

పెద్దపల్లి,మార్చి 16(జనంసాక్షి) : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిపెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తో పాటు పాలనాధికారి బి. ప్రకాష్‌లి కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణం చెందిన గెల్లు కేతమ్మ వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డీఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తెలిపారు.అంతర్గం గ్రామానికి చెందిన కొంకటి స్వరూప గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల యూనిఫాం కుట్టించే టెండర్ ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యా శాఖ అధికారికి రాస్తూ పరిశీలించాలని తెలిపారు.ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన తాండ్ర సుమన్ గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎలాంటి పన్నులు చెల్లించకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బృంద ఫంక్షన్ హాల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేయగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారి గంగయ్య తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడి కోసం వెళ్ళకుండా అంగన్వాడీ టీచర్ల అరెస్ట్



ఎల్లారెడ్డిపేట, మార్చి 16, (జనంసాక్షి) :

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి సోమవారం హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న టీచర్లను ముందస్తు అరెస్ట్ చేశారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న సిడిపిఓ గుగ్రం ఉమారాణి, ఎల్లారెడ్డిపేట సెక్టార్ సూపర్వైజర్ జి. అనూష, ఎస్ఐ రాహుల్ రెడ్డితో మాట్లాడి అంగన్వాడీ టీచర్లను అధికారుల పూచికత్తులతో విడిపించి తీసుకెళ్ళారు. వేతనాల పెంపు, ఒక పూట బడి కోసం అంగన్వాడీ టీచర్లు వెళ్తుండగా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో అంగన్వాడీ టీచర్లు కొర్రి సునీత, నేవూరి నర్మద, నల్లనాగుల కవిత, సుంకరి బాలనర్సమ్మ, అరుణ, మల్లారం సులోచన, బుర్క కృష్ణవేణి, ఆయమ్మలు రేణుక, బోస్ల రేణుక, మంగురపు రవళి, రేసు సత్తమ్మ, మిడ్ డే మిల్స్ కార్మికులు కూడా ఉన్నారు.

# జనగణన కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

పెద్దపల్లి,మార్చి 16(జనంసాక్షి) :

జనగణన 2027 కార్యక్రమాన్ని మన పెద్దపల్లి జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు.సోమవారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్,హౌసింగ్ సెన్సస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ.అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ జనగణన తొలి దశ పై శిక్షణ కార్యక్రమం మార్చి 16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు నిర్వహించబడుతుందని అన్నారు.జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో




నమోదు చేయడం జరుగుతుందని వివరించారు.జనగణన ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారి మీద ఉందన్నారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కేటాయించిన అధికారులు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది అవగాహన పొందాలని తెలిపారు.జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మండల/ మున్సిపల్/ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో మిత్రుడు మృతిచెందగా ఆ కుటుంబానికి ఆర్థిక సాయం

ఎల్లారెడ్డిపేట, మార్చి 16, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మానేకోర్ కిషన్ గుండెపోటుతో ఇటీవల మృతిచెందగా కలిసి చదువుకున్న ఆ మృతుని కుటుంబానికి తోటి మిత్రులు సోమవారం ఆర్థిక సాయం అందించారు. 1996-97 బ్యాచ్‌లో పదవ తరగతి వరకు మృతుడు తమ తోటి కలిసి చదువుకొని భార్య పిల్లలతో నిరుపేద కుటుంబంగా జీవిస్తు మృతిచెందడం చాలా బాధకరం అన్నారు. చేయూత మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 వేల ఆర్థిక సాయం మృతుడి కుటుంబానికి అందించి మనోధైర్యాన్ని కల్పించడం జరిగిందని ఫౌండేషన్ నాయకులు మహ్మద్ బాబా, ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

